# పేతురు మరియు ఇతర అపొస్తలులు యేసు చెప్పినట్టుగా శిష్యులను తయారు చేశారు

పిల్లలకు బోధించేవారు D3b పాఠం చదివి అధ్యయనంచేయాలి.

**ప్రార్థన :** "పరలోకమందున్న మా తండ్రీ, నేను మరియు నేను తర్ఫీతునిస్తున్నవారు మా ప్రియ ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తుకు నిజమైన శిష్యులముగా ఉండడానికి సహాయం చేయి. మేము ఆయనకు లోబడడానికి మరియు ఆయన ఆజ్ఞలకు లోబడగలిగినంతగా ఆయనను ప్రేమించగలిగిన శిష్యులను తయారు చేయడానికి సహాయం చేయి. మేము అన్నింటికన్నా ముందు అన్నింటికన్నా ఎక్కువగా మనుషులు చేసిన అన్ని నియమాలకన్నా అధికంగా ఆయన ఆజ్ఞలకు లోబడడానికి సహాయం చేయి. యేసు పేరట వేడుకొంటున్నాం ఆమెన్!"

1. **పేతురు మరియు ఇతర అపొస్తలులు క్రొత్త విశ్వాసులను ధైర్యంగల శిష్యులుగా ఎలా మార్చారో కనుగొనండి.**

- పెంతెకోస్తు దినాన రోమా సామ్రాజ్యంలోని యూదులందరూ యెరూషలేంలో సమావేశమై పేతురు బోధను విన్నారు. వారిలో ఎంతో మంది అతని సందేశానికి వ్యతిరేకులు అయినా అతడిలా చెప్పాడు. "ఇశ్రాయేలు ప్రజలారా...దేవుడు అనేక మహత్కార్యాలను అద్భుతాలను మీ మధ్య చేయడానికి నజరేయుడైన యేసును మీ వద్దకు పంపించాడు...కానీ మీరు దుష్టులైన వారి సహాయంతో ఆయనను సిలువవేసి చంపారు. కాని దేవుడాయనను మృతులలో నుండి లేపాడు...మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించాడు" (అ॥కా॥ 2:22-36).



- ఆ దినాన 3000 మంది యూదులు పశ్చాత్తాపపడ్డారు. బాప్తీస్మం పొందారు మరియు మొదటి క్రైస్తవ సంఘంలో చేర్చబడ్డారు. అ॥కా॥ 2:38-41.
- ఆశ్చర్యకరమైన రీతిలో అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం పూర్తికాకముందే ఆ నూతన విశ్వాసులంతా యేసు యొక్క ఆజ్ఞలన్నింటికి విధేయయులైనట్టుగా వ్రాయబడింది. అదంత త్వరగా ఎలా జరిగింది? పేతురు మరియు అతని తోటి అపొస్తలులు ఏం చేశారో చూద్దాం. అప్పుడు మనమూ అదే చేద్దాం.
- పెంతెకోస్తు దినానికి ఏడు వారాల ముందు యేసు మరణం జయించి తిరిగి లేచాడు. నలభై రోజుల పాటు తన అపొస్తలులకు చాలాసార్లు కనబడి తన చివరి ఉపదేశాల నిచ్చాడు. పెంతెకోస్తుకు పది దినాల ముందు ఆయన పరలోకంలోకి ఆరోహణం కావడం వారు చూశారు.
- యేసు ఎన్నో విషయాలు ఆజ్ఞాపించాడు. ఆయన ఆజ్ఞాపించిన వాటన్నింటిని ఏడు ప్రధాన ఆజ్ఞలుగా వర్గీకరించవచ్చు. ఆ ఏడు ఆజ్ఞలను మొదటి 3000 మంది క్రొత్త విశ్వాసులు వెంటనే పాటించడం ప్రారంభించినట్టు అపొస్తలులు కార్యములు 2వ అధ్యాయంలో చూస్తాం ఒక ప్రత్యేకమైన పేరుతో చెప్పబడని ఒకేఒక ఆజ్ఞ "ప్రేమ" దానిని వారు తమ సహవాసం ద్వారా మరియు పంచుకోవడం ద్వారా చూపించారు.

- శిష్యులను తయారు చేయగల మంచి శిక్షకులందరూ పేతురువలె యేసు ఆజ్ఞలకు లోబడాలని బోధిస్తారు. సంపూర్ణ విధేయత ఒక సంఘాన్ని విడిపోని గొలుసువలె బలంగా ఉంచుతుంది.
- క్రింద ఇవ్వబడిన ఏడు ఆజ్ఞలను చూడండి. వాటిలో మీ సంఘం పాటించవల్సిన ఆజ్ఞను లేదా మీ సంఘం మెరుగుపర్చుకోవల్సిన అంశాన్ని గుర్తించండి.




1. పశ్చాత్తాపపడి, విశ్వాసముంచి, పరిశుద్ధాత్మున్ని స్వీకరించాలి. మారుమనస్సు, నూతన పర్చబడుట, మార్కు 1:15; యోహాను 3:16; యోహాను 20:22.
2. బాప్తీస్మం పొందాలి. రూపాంతరం చెందిన క్రొత్త జీవితాన్ని బాప్తీస్మంతో ప్రారంభించాలి, అ॥కా॥ 20:38; మత్తయి 28:18–20.
3. ప్రేమించాలి. దేవున్ని, పొరుగువారిని, తోటి విశ్వాసులను, అవసరతలలో ఉన్న వారిని మరియు శత్రువులను(క్షమించి) ప్రేమించాలి. మత్తయి 22:36–40; యోహాను 13:34–35; లూకా 10:25–37; మత్తయి 5:43–48.
4. ప్రభురాత్రి భోజనం ఆచరించాలి. ప్రభు సంస్కారం (ప్రభువు బల్ల) ఆరాధనలో మనం ఆచరించేవన్నీ. మత్తయి 26:26–28; యోహాను 4:24.
5. ప్రార్థించాలి. యేసు నామంలో ప్రార్థించాలి వ్యక్తిగతంగానూ, కుటుంబంగానూ ప్రార్థించాలి. విజ్ఞాపన చేయాలి. ఆత్మీయ పోరాటం పోరాడాలి. యోహాను 16:24
6. ఇవ్వాలి. మన ఆస్తి, సమయం, మరియు తలాంతులకు మనం జవాబుదారులం. వాటిని సరిగ్గా ఉపయోగించవల్సిన గృహనిర్వాహకులం మనం లూకా 4:38; మత్తయి 6:1-4.
7. శిష్యులను తయారుచేయాలి. (క్రీస్తు కొరకు సాక్ష్యమివ్వడం, ఆయన మందను కాయడం, వాక్యాన్ని అన్వయించడం, నాయకులకు శిక్షణ నివ్వడం, మిషనెరీలను పంపించడం) మత్తయి 28:18–20.

యేసు ఇచ్చిన గొప్ప ఆజ్ఞను మత్తయి 28:18–20లో కంఠస్థం చేయండి. అంతేగాకుండా దాని నుండి క్రింది విషయాలను కూడా కనుక్కోండి.

- తనను వెంబడించేవారు శిష్యులను తయారుచేయాలని యేసు ఏ అధికారంతో చెప్పాడు?
- పునరుత్థానుడు విజయుడైన యేసు ఈ భూమి మీద మరియు పరలోకములో తనకున్న అధికారంతో, రాజులందరికన్న అత్యున్నత అధికారంతో, ఒక దేశాధ్యక్షుడు లేదా సైన్యాధికారికన్నా మిన్నయైన అధికారంతో మనకు ఆజ్ఞాపించాడు. శిష్యులను తయారుచేయడానికి మనం ఎవరి దగ్గరికి వెళ్ళాలని ఆయన ఆజ్ఞాపించాడు?
- బాప్తీస్మం ఇవ్వడం మాత్రమేకాక అన్ని జనాంగాల నుండి శిష్యులను తయారుచేయమని ఆయన ఎలా చెప్పాడు?
- యేసు ఆజ్ఞలన్నింటికీ లోబడాలని శిష్యులకు బోధించవల్సిన గొప్ప బాధ్యతను సులభంచేయగల ఏ ఆదరణకరమైన వాగ్ధానాన్ని యేసు ఇచ్చాడు?
- పెంతెకోస్తు దినాన దేవుడు తనశక్తివంతమైన కార్యాన్ని ప్రారంభించినప్పుడు యేసును వెంబడించిన వారు ఏంచేస్తున్నారో అ॥కా॥ 1:14లో కనుగొనండి.
- అపొస్తలులు ఏమి చేయడానికి పరిశుద్ధాత్ముడు సామర్థ్యమిచ్చాడు? దానివల్లనే యూదులు పేతురు ప్రసంగం విన్నప్పుడు ఒప్పించబడ్డారు. అ॥కా॥ 2:1–24లో కనుగొనండి.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన కార్యక్రమాలను రూపొందించండి.**

- విశ్వాసులందరూ సులభంగా జ్ఞాపకంపెట్టుకోగలుగునట్లు యేసు ఇచ్చిన ప్రధాన ఆజ్ఞలను గూర్చి ఒక పాట వ్రాయమని సృజనాత్మకత కలిగిన వారిని కోరండి.

- యేసు ఇచ్చిన ఆజ్ఞలన్నింటిని ఇంకా పాటించలేకపోతున్న విశ్వాసులెవరైనా ఉంటే, వారిని దర్శించి కావల్సిన ఉపదేశాన్నివ్వండి.
- ఈ ఆజ్ఞల పునాది మీదనే మనం పరిచర్యలన్నింటిని నిర్మిస్తామని వారికి వివరించండి.
- ఒకవేళ విశ్వాసులు యేసు ఇచ్చిన ఆజ్ఞలకు ప్రేమతో లోబడకుండా రాత్రింబవళ్ళు తమ పెదవులతో దేవున్ని స్తుతించినట్లుయితే దేవుడు వారి స్తుతిని అంగీకరించడు. మత్తయి 14:1–8.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జత పనివారితో కలిసి కార్యక్రమం రూపొందించుకొండి.**

సందర్భానికి మరియు స్థానిక సంప్రదాయాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

వాటిని ఏ క్రమంలో ప్రదర్శించినా మొదట క్రైస్తవ సంఘం యొక్క కథ చెప్పండి. పేతురు మరియు ఇతర అపొస్తలులు క్రొత్త విశ్వాసులందరికీ ప్రారంభం నుండే క్రీస్తు ఆజ్ఞలకు లోబడాలని ఎలా బోధించారో కూడా వివరించండి.

- యేసు చేసిన తుది ఉపదేశం యొక్క ప్రాముఖ్యతను మత్తయి 28:18–20 నుండి వివరించండి.
- యేసు చెప్పిన ఏడు ప్రధాన ఆజ్ఞలను కంఠస్థం చేయడానికి విశ్వాసులకు సహాయం చేయండి.
- మన బోధనకు మరియు పరిచర్య అంతటికీ ఈ ఆజ్ఞలే పునాది అని వివరించండి.
- యేసు అనే బండమీద ఇల్లుకట్టుకొన్న బుద్ధిగలవాన్ని గూర్చిన ఉపమానాన్ని నాటికగా ప్రదర్శించమని పిల్లలను కోరండి.
- బుద్ధిగలవాడు యేసు ఆజ్ఞలను విన్నాడు మరియు లోబడ్డాడని వివరించండి.
- పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న ప్రశ్నలను పెద్దలనడగవచ్చు.

యేసువలె శిష్యులను తయారుచేయడానికి సహాయంచేయమని పరిశుద్ధాత్మున్ని అడగండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి అ॥కా॥ 2:46 చదవండి. అది యేసు ఇచ్చిన ప్రధాన ఆజ్ఞలలో ఒకటి అని వివరించండి. మొదట విశ్వాసులు తమ గృహాలలో రొట్టె విరుచుట ద్వారా యేసుకు లోబడ్డారు.

యేసు ఆజ్ఞలకు లోబడమని విశ్వాసులకు బోధించిన సేవకులను నివేదికలివ్వమని చెప్పండి.

వారమంతా చేయడానికి మీరు రూపొందించిన కార్యక్రమాలను ప్రకటించండి మరియు అవి చేయడానికి ఏర్పాట్లు చేయండి.

ఒకరినొకరు ప్రోత్సహించుకోవడానికి ప్రణాళికలను నిర్ధారించుకోవడానికి మరియు ఒకరికొరకొకరు ప్రార్థించడానికి వీలుగా ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున గుంపులుగా విడిపోండి.

**కంఠత వాక్యం :** యోహాను 14:15. "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net